NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమ వారం 21-7-2025 03



## 21న విద్యుత్ ఉద్యోగుల చలో విజయవాడ

### జయప్రదం చేయాలని కోన లక్ష్మణ్ పిలుపు



అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న అన్నివిభాగాల ఉద్యోగులు, కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘటితంగా ముందుకు రావాలని, ఈనెల 21న విద్యుత్ సౌధ కార్యాలయం వద్ద నిర్వహించే 'చలో విజయవాడ' జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ పిలుపునిచ్చారు.అనకాపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ'జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్లలో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది, మీటర్ రీడర్లు, ఎనర్జీ అసిస్టెంట్లు తదితరులందరూ ఈ ఉద్యమంలో పాల్గొని తమ సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరారు. 11 ప్రధాన డిమాండ్లు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని, యాజమాన్యాలు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల ఉద్యోగుల ఆత్మగౌరవానికి దెబ్బ తగులుతోందన్నారు. ఉద్యోగుల సహనం పరీక్షించొద్దని ఆయన హెచ్చరించారు. విద్యుత్ రంగాన్ని నిబద్ధతతో నడిపించే అసలైన శ్రమజీవుల హక్కుల కోసం ఈ పోరాటం జరుగుతోందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు విజయవాడకు తరలిరావాలని, చలో విజయ వాడ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జీవో నెంబర్ 3పై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకండి: వంపూరు గంగులయ్య



పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి గారి అధ్యక్షతన జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణకు పాడేరు, అరకు నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు రావాలని జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. ఈనెల 22న పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన వర్క్ షాప్ జరగనుందని ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం కూటమి ప్రభుత్వం సాంకేతిక అంశాలను అధిగమిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ వర్క్ షాప్ జరుగుతుందని తెలిపారు. ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాపాలను సరి చేసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వం ఈ ఆలోచన చేసిందని తెలిపారు. జీవో నెంబర్ 3 అమలు, గిరిజన చట్టాలు రక్షణ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అనేందుకు ఇదే ప్రత్యక్ష సాక్షం అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి మనమంతా సహకారం అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీ అభిప్రాయాలను మీ వినతి పత్రాలను సంచాలకులకి అందజేయాలని తెలిపారు.

## పండగలో అన్నదానం, చిల్లర వ్యాపారుల కడుపు నింపిన పాలకుర్తి

### దాన గుణం! ఆయన సొంతం!!



మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి

అన్నదాత డొక్కా సీతమ్మ అమ్మ వారి స్ఫూర్తి ఆ యువకుడిలో దాన గుణాన్ని అలవరిచింది. తనకు కలిగినంత లో కొంత వెచ్చించి పొరుగు వారికి ఆపన్నహస్తం అందిస్తూ పదుగురికి ఆదర్శం గా నిలుస్తున్నారు అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కస్పాజగన్నాధపురానికి చెందిన పాలకుర్తి అరుణ్ కుమార్ .ప్రతి ఏటా ఇక్కడ జరిగే గ్రామ దేవత పండుగకు వ్యాపారం నిమిత్తం పొరుగు ప్రాంతాలు నుంచి పలువురు చిల్లర వర్తకులు వస్తుంటారు. తినడానికి బోజనం దొరక్క కాస్త ఇబ్బంది పడుతుంటారు.స్వయంగా వ్యాపారి అయిన అరుణ్ కుమార్ సహచర వ్యాపారులు పడుతున్న అవస్థను గ్రహించారు. కాస్త అన్నదానం చేస్తూ వారి ఆకలిని తీర్చే ప్రయత్నం చేస్తుంటారు. ఈ ఏడాది కూడా దాత అరుణ్ కుమార్ తన సేవను కొనసాగిస్తున్నారు. వారికి అవసరమైన బోజన వసతి సమకూర్చారు. తన స్వగృహంలో నే అన్నం తయారు చేయించారు. బార్య,భర్తలే స్వయంగా వారందరికి ఆహారం వడ్డించారు. పదాకులు తీసుకుని బువ్వ పెట్టడం తమ కెంతో తృప్తినిస్తుందని దంపతులు అరుణ్ కుమార్ తెలియజేశారు. అన్న దాత అరుణ్ కుమార్ సేవాస్ఫూర్తి నిజం గా అభినందనీయమే.ఆ కుటుంబానికి అమ్మ వారి ఆశీస్సులు,అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ,ఆకాంక్షిస్తోంది.

## కరుణించిన వరుణుడు

### ఊపిరి పోసుకున్న వరి ఆకుమడులు .. ఆనందంలో రైతన్నలు



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

గత వారం రోజులుగా భానుడి ప్రతాపానికి వరి ఆకుమడులు మాడిపోతుండగా రైతన్నలు ఆవేదన చెందేవారు. అయితే ఆదివారం చీడికాడ మండలంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తేలికపాటి వర్షం కురవడంతో వారి ఆకుముడలు ఊపిరి పోస్ట్ పోగా పంట పొలాల్లో నీరు చేరింది. దీంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీజన్ పోతుంది మరలా ఆకుమడలు వేసుకోవాలేమో, ఇప్పటికే వరి విత్తనాలు కొనుగోలు చేసి తీసుకువచ్చాము ఇవి నష్టపోక తప్పదని భావిస్తున్న తరుణంలో వరుడు కరుణించి వర్షం కురవడంతో రైతన్నలకు ఆనందం కలిగింది. వాతావరణ శాఖ వర్షాలు పడతాయని సూచిస్తున్నప్పటికీ మండలంలో ఆదివారం మధ్యాహ్నం వరకు ఎండలు కాస్ అయ్యే తప్ప వర్షాలు పడలేదు. ఎట్టకేలకు ఆదివారం వర్షం కురవడంతో రైతన్నల ఆనందం పట్టలేనంతగా కనిపించింది.

## ఆంధ్రాలో (ఏటీఎం) ఎనీ టైం మద్యం!!?

### తలుపుకొట్టు మద్యం పట్టు???

### వేల పాల లేకుండా విక్రయాలు???

### చోద్యం చూస్తున్న అధికారులు???

### సంతోషం వ్యక్తం చేస్తున్న మందుబాబులు!!!!

### ఇబ్బందులు పడుతున్న మహిళలు కుటుంబీకులు!!!





చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రాలో 24 గంటలు ప్రతి జిల్లాలో పట్నాలలో. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అందుబాటులో ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. ఏటీఎం అంటే ఎనీ టైం మనీ అనుకుంటే పొరపాటే. ఎనీ టైం మద్యం అన్న చందంగా బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం లభిస్తోంది. అయినా అధికారులు చూసి చూడనట్టు వ్యవహారించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం వ్యాపారులకు రాజకీయ నేతల సహకారం పుష్కలంగా ఉండడం, నేతలు అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతుందనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. దీంతో ప్రతి గ్రామంలో మద్యం బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. కిరాణా దుకాణం, పాన్ షాప్, టిఫిన్ సెంటర్ లేని గ్రామాలు అనేకం కనిపిస్తాయి, కానీ మద్యం బెల్ట్ షాపు లేని గ్రామం కాగడా పెట్టి వెతికినా కనిపించదంటే ఆశ్చర్యపోక తప్పదు. మరో చిత్రమ్ ఏమిటంటే మెడికల్ షాపులు ఉదయం 9 నుంచి రాత్రి 9:00 వరకే మందులు దొరుకుతాయి. ఆస్పత్రులు ఉన్నచోట పదిన్నర వరకు మందులు దొరుకుతాయి. కానీ మద్యం మాత్రం 24 గంటలు లభ్యమవుతుందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. మద్యం లైసెన్స్ షాపులు పక్కనే పాన్ షాపుల్లో రాత్రి పది నుండి ఉదయం 10 వరకు దర్జాగా విక్రయించడమే కాకుండా క్వాటర్ బాటిల్ ఎమ్మార్పీ పై 50 రూపాయలు అధికంగా పెంచి విక్రయిస్తున్నారు. ఒక బీరు కు ఎమ్మార్పీ పై 50 రూపాయలు వెచ్చించి అమ్ముతున్నారని మందుబాబులు చెబుతున్నారు. ఇదే కాకుండా గుడి బడి అన్నా బేధం లేకుండా బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తున్నారని మహిళలు చిన్నారులు అధికంగా సంచరించే చోట సైతం మద్యం బెల్టు షాపులు ద్వారా విక్రయిస్తున్నారని దీంతో మహిళలు చిన్నారులు మందుబాబుల చేష్టాలకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. కొన్ని లైసెన్స్ మద్యం షాపులు కల్తీ చేసే విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. లైసెన్ షాపుల్లోనే కల్తీ జరుగుతుంటే ఇక బెల్ట్ షాపుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లాలోని అనేక మండలాల్లో బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయనే గుసగుసలు లేకపోలేదు. మద్యం దుకాణదారుడు గ్రామానికి కొంత కట్టుబడి కట్టి ఆ గ్రామంలో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తున్నారని, గ్రామానికి ఆదాయం వస్తుందని గ్రామస్తులు బెల్ట్ షాప్ నిర్వహణకు అనుమతులు ఇస్తున్నారని దీంతో బెల్ట్ షాపులు విజృంభిస్తున్నాయని పలువురు బాహటంగాచెబుతున్నారు.

పెళ్లిళ్లకు. పుట్టినరోజు వేడుకలకు, గ్రామదేవత పండుగలకు. కల్తీ మద్యం సరఫరా అవుతుందని గ్రామాల్లో తాగుబోతులు చెప్పుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ వారి కంటికి కనిపించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. లైసెన్స్ షాపులు లేని ప్రధాన గ్రామాల్లో రెండు మూడు గంటల షాపులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారయ్యిందో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపుల నిరోధానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎక్సైజ్ శాఖకు చెందిన ఓ అధికారి (పేరు నిరాకరించారు) వద్ద ప్రస్తావించగా బెల్టు షాపులోఉన్నాయని తమకుతెలియదనితెలిసిన వెంటనే దాడులు జరిపి కేసులు నమోదు చేస్తున్నామని, ఎక్కడైనా బెల్ట్ షాపులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పడం గమనార్హం.

## మృతి చెందిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

### దాతకు అభినందనల వెల్లువ



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం నియోజవర్గం బుచ్చయ్యపేట మండలం పొట్టిదొరపాలెం గ్రామంలో ఆదివారం మండల ప్రధాన కార్యదర్శి మండపాక బాబురావు స్వంత నిధులతో సమకూర్చిన 12,000 రూపాయలను ఈ మధ్యకాలంలో గ్రామంలో మరణించిన బొబ్బిలి అప్పారావు ,మొల్లి చెల్లయ్య ,వడ్డీ కళ్యాణం ,నంబారు నారాయణమ్మ ,బూర శ్రీరామ్ , పల్లా రాముల కుటుంబాలకి ఒక్కో కుటుంబానికి 2000 రూపాయల చొప్పున చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో నియోజకవర్గంలోని గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని ముఖ్యంగా పొట్టిదొరపాలెం గ్రామంలో పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తిని అందిపుచ్చుకొని చాలాకాలం నుంచి బాబురావు తన స్వంత నిధులతో పేదలను ఆదుకోవడం గొప్ప విషయం అని అన్నారు. భవిష్యత్తులో కూడా రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడంలోనూ, మేలు చేయడంలోనూ జనసేన పార్టీ నాయకులు ముందు ఉంటారని తెలియజేస్తూ కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన వారిని ఓదార్చి వారికి భవిష్యత్తులో కూడా జనసేన పార్టీ భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డి.ఎస్ నాయుడు, బలిజ మహారాజు , పార్టీ నాయకులు బుదిరెడ్ల అరుణ్ , కందిపూడి గోవింద్ , ముచ్చకర్ల నగేష్ , వడ్డి గణేష్ , కోన రమణ , చింతల కిషోర్ , రత్నాజి పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడి



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ సూచనలతో తాళ్లపూడి పోలీసులు సారా బట్టిలపై దాడులు ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా సూరయ్యపేట బీమోలు సరిహద్దుల్ల లో మారుమూల గల చింతలపూడి కెనాల్ కాలువ గట్టుల వెంట సారా కాస్తున్నారన్న సమాచారం తో పరిశీలించగా, అక్కడ సారాకు ఉపయోగించే 4 పీపాల బెల్లం వూటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ మాట్లా డుతూ, సారా, పేకాట, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యక్ర మాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. డ్రోన్ నిఘా ఉందని హెచ్చరించారు.

## పొంచి ఉన్న ప్రమాదం స్పందించకుంటే చెల్లించక తప్పదు భారీ మూల్యం



### ప్రమాదకరంగా దాసరయ్యపాలెం - మరుపాక రహదారి

రావికమతం/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

దాసరయ్యపాలెం నుండి మరుపాక గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న చిన్నపాటి కల్వర్టు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. గత కొన్ని రోజులుగా ఈ మార్గాన్ని ఉపయోగించే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గుండా రావికమతం మండల కేంద్రం నుండి మరుపాక ఆదర్శ పాఠశాలకు విద్యార్థులను తరలించే ఆర్టీసీ బస్సు సేవలను కూడా నిలిపివేశారు. కల్వర్టు దెబ్బతినడంతో ఆర్ అండ్ బి అధికారులు భారీ వాహనాలు ప్రవేశించకూడదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా కొంతమంది నిర్లక్ష్యంగా అదే మార్గంలో లారీలు నడుపుతూ ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నారు. మండలంలోని 28 పంచాయతీలకు చెందిన విద్యార్థులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆర్టీసీ బస్సు విద్యార్థులను దాసరయ్యపాలెం వరకు మాత్రమే తీసుకువచ్చి దించడం వల్ల, విద్యార్థులు ఇంకా రెండు కిలోమీటర్ల దూరాన్ని నడుచుకుంటూ స్కూలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ, కల్వర్టు పూర్తిగా కూలిపోయే ప్రమాదం అధికంగా ఉంది. అదే జరిగితే ఈ మార్గం పూర్తిగా మూసుకుపోతుంది. దీంతో విద్యార్థుల పాఠశాలలకు వెళ్లే వీలు లేకుండా పోవడమే కాకుండా, గ్రామాలకు మధ్య రాకపోకలే నిలిచిపోవచ్చు. అధికారులు తక్షణమే స్పందించి ఈ మార్గంలో వాహనాలను నిలిపివేయాలని, నూతన కల్వర్టు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని,పూర్తి స్థాయిలో రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## వేములూరు గ్రామ దేవతకు సారె సమర్పణ



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం వేములూరు గ్రామదేవత వేములమ్మ తల్లికి ఆషాడ మాసం పురస్కరించుకుని ఆదివారం అత్తింటి సారే ఘనంగా సమర్పించారు. అత్తింటి వారు కోటికలపూడి సూర్యారావు కుటుంబ సభ్యులు వేములూరు గ్రామస్తులు సారే మహోత్సవం నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య, కోలాట భజనలతో రకరకాల స్వీట్లు, పిండి వంటలు, పళ్ళు, పసుపు కుంకుమ నూతన వస్త్రాలతో గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోటికలపూడి అబ్రహం లింకన్, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు డీలర్ల వద్ద స్టాక్ రిజిస్టర్లు రికార్డులను పరిశీలించిన అధికారులు అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు రైతులకు ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు సరఫరాలో పారదర్శకత పాటించాలని అవసరమైన ఎరువులు రైతులకు సకాలంలో అందించాల్సిందిగా సూచించారు ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి
- ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలి
- పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలిలి
- ప్రైవేట్ విద్యా సంస్థల షూ టై బెల్ట్ పాఠ్యపుస్తకాల విక్రయ దందాను అరికట్టాలి
- తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్



హుజూరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి జూలై 20

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ కోరారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్‌లు కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అసలే వర్షాకాలం వర్షం కురిస్తే చాలా వరకు హాస్టల్ భవనాలు పాఠశాల భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే వాటిని కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు దాదాపు 8000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్‌లు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ మరియు డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు అందించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతులు లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలను మరియు కళాశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో షూ టై బెల్ట్ పాఠ్య పుస్తకాల దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు.

# అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జులై 20

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను మహ్మద్ అజిదా బేగం 38500 కీర్తిశేషులు తంగడి రాజేశ్వరరావు మరణించగా వారి కుమారుడు సాగర్ 60000 వేల రూపాయల చెక్కులను అందజేశారు లబ్ధిదారులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లి అప్పులతో బాధపడుతున్న మాకు సీఎం సహాయ నిధి మా నిరుపేద కుటుంబంలో వెలుగు నింపిందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ల బోయిన రాజు యాదవ్ శ్రీపతి మొగిలి ఎర్రోళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటనలో ముఖం చాటేసిన జన సైనికులు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన తొలి అడుగు ' ప్రారంభ కార్యక్రమానికి చోడవరం విచ్చేసిన రాష్ట్ర సాగునీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటనకు జన సైనికులు మొహం చాటేశారు. ఒక్క బి.జె.పి. నాయకులు కందర్ప రమణ మూర్తి తప్ప మిగిలిన నాయకులు కూటమి ప్రభుత్వ పాలన సంబరాల్లో పాల్గొనక పోవడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయా0శం అయింది. ఇదే సమయంలో నియోజకవర్గంలోని కొత్తకోట గ్రామంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు ఇంట నామినేటెడ్ పదవుల సంబరం కొనసాగడం .... రాష్ట్ర మంత్రి పర్యటన కన్నా ముఖ్యమేమో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# శ్రీ కాళికాదేవి మాతాకు ఘనంగా బోనాల ఉత్సవాలు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జూలై 20:

మెదక్ పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలతో యువకుల నృత్యాలతో శివసత్తుల ఆటలతో శ్రీ మాతా కాళికాదేవి అమ్మవారికి ప్రతి స్వర్ణకారుల ఇంటి నుండి బోనాలు తలపై ఎత్తుకొని ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారని మెదక్ జిల్లా స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవిచారి తెలిపారు.అలాగే ప్రతి ఏటా ఆషాడ మాసంలో శ్రీ కాళికాదేవి మాతాకు బోనాలు సమర్పించి కోరుకున్న మొక్కులు తీర్చుకుంటార న్నారు.ఈ బోనాల ఉత్సవంలో అర్చకులు బద్దోజు శివరామ చారి,పట్టణ అధ్యక్షులు ఏలేశ్వరం బ్రహ్మచారి,ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల వేణు, కోశాధికారి సరాపు కాశీనాథం, ఆలయ కమిటీ అధ్యక్షులు బ్రహ్మచారి,చెన్నోజి మహేష్, నల్ల నాగుల రాజు, యువత అధ్యక్షులు మంతోజు రవి, చెన్నోజి నరేష్, మైలవరం నవీన్,ప్రతినిధులు లక్ష్మీకాంతం,సుంకోజి బ్రహ్మచారి, జేవల్ శ్రీనివాస్, రాచపల్లి శ్రీనివాస్,చిన్నోజి చంద్రమౌళి తోపాటు స్వర్ణకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాల ఊరేగింపుతో మొక్కులు చెల్లించుకున్నారు.

మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు యువకులు ముత్యాలతో బోనాల ఉత్సవం ముందుకు సాగింది. రాత్రి బోనాలు కాళికాదేవి ఆలయంలో సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవంలో అర్చకులు బద్ధోజు శివరామ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవిచారి, పట్టణ అధ్యక్షులు ఏలేశ్వరం బ్రాహ్మ చారి, ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల వేణు, కోశాధికారి సరాపు కాశీనాథం, ఆలయ కమిటీ అధ్యక్షులు బ్రాహ్మ చారి చెన్నోజీ మహేష్, నల్లనాగుల రాజు, యువత అధ్యక్షులు మత్తోజు రవి, చెన్నోజీ నరేష్, మైలవరం నవీన్, ప్రతినిధులు లక్ష్మికంతం, సుంకోజు బ్రాహ్మచారీ, జెవల్ శ్రీనివాస్, రాచపల్లి శ్రీనివాస్, చెన్నోజీ చంద్ర మౌళి, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలి

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కల్తీకల్లు విక్రయిస్తున్నారని గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మద్యం మాఫియా కు తలొగ్గి కులవృత్తిని నిర్వీర్యం చేయవద్దన్నారు. కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఐదు ఎకరాల స్థలం,డ్రిప్ సౌకర్యం కల్పించి ఈత చెట్లను పెంచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్ , బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్,బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ టూల్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో బోనాల పండుగను మన వేములవాడ పట్టణంలోని నంది కామన్ పాఠశాలలో ఘనంగా అత్యంత వైభవంగా జరుపుకున్నాము పిల్లలు తెలంగాణ సాంప్రదాయాల కనుగుణంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకున్నారు పిల్లలు వారి వారి వేషధారణలో అమ్మవారు పోతు రాజుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ సంతోషం వ్యక్తం చేసినారు డైరెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షములు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హన్మాజీపేట నక్క వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఎన్నో ఏండ్ల కళ ఇప్పటికి నెరవేరింది ఆనందంలో ప్రజలు







నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఆది శ్రీనివాస్ దశాబ్ది కాలంగా అభివృద్ధికి నోచుకోని పనులను చేస్తూ వేములవాడను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు హనుమాజీపేట నక్క వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని ఆయన ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. బ్రిడ్జి ప్రారంభంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలకు నేటితో మో క్షం లభించిందనీ తెలిపారు ఇచ్చుట మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు ఎదురుగట్ల మాజీ సర్పంచ్ కరుణాకర్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణన్ని రాజన్న టెంపుల్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు ప్రాచీన భీమేశ్వర ఆలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కోడెల మొక్కుల నిలయంగా అత్యంత విశిష్ఠత కలిగిన వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8 మంది మంత్రుల సమక్షంలో గత ఏడాది భూమి పూజ చేసుకున్నామని గుర్తు చేశారు. అనేక రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల గురించి వివరిస్తూ 2023 బడ్జెట్‌లో రూ. 50 కోట్లు 2024-25 బడ్జెట్‌లో రూ.100 కోట్లు రాజన్న ఆలయం పట్టణ అభివృద్ధి కోసం కేటాయించారని చెప్పారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ సూచనలు సలహాలతో ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టామని దీనికి రూ. 47 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు మొదటి దశలో రూ 76 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని శృంగేరి పీఠాధిపతుల పరిరక్షణ కమిటీ వారి సలహాలు సూచనలు శాస్త్ర ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు ఆలయ అభివృద్ధి విస్తరణకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు రాజన్న ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాచీన ఆలయమైన భీమేశ్వర ఆలయంలో కూడా అభివృద్ధి పనులు చేపడుతున్నామని శ్రీనివాస్ చెప్పారు. పురాతన కాలం నుండి రాజన్న ఆలయానికి తోడుగా భీమేశ్వర ఆలయం ఉందని, పురాణాల ప్రకారం శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఇంద్రుడు శ్రీరాముడు పంచ పాండవులు దర్శనం చేసుకుని భీమేశ్వర ఆలయంలో పూజలు చేసినట్లుగా ఉందని వివరించారు భీమేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని రాజన్న ఆలయ విస్తరణ జరుగుతున్న సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో క్యూలైన్ల నిర్మాణం అభిషేక మండపాలు కల్యాణ మండపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రూ. 3 కోట్ల 44 లక్షలతో భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామని ఈ పనులు నెల రోజుల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. భీమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన భరోసా ఇచ్చారు. వీలైనంత త్వరగా రాజన్న ఆలయ విస్తరణ చేపట్టి పనులు పూర్తి చేసి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాజన్న భక్తులు పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న ఆలయ విస్తరణ అభివృద్ధి తొందరలోనే అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిని సమాంతరంగా చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన అన్నారు.రూ. 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం టెండర్లు పూర్తయ్యాయని, వేములవాడ రాజన్న ఆలయంలో రూ. 76 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం రూ.150 కోట్లతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, వచ్చే బడ్జెట్‌లో కూడా



నిధులు కేటాయింప చేసుకుని దశలవారీగా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అందరి ఆలోచనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ఉంటుందని రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ చేసే సమయంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ముగించారు. రాజన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఈవో రాధాబాయి మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలయ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్**

**- డబ్బు వాయిదాలతో ఘనంగా బోనాల ఊరేగింపు**



**తాండూరు జూలై 20:**

పట్టణంలోని ఆదర్శనగర్ పాతకుంట శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్ సతీమణి కిష్టమ్మ అమ్మవారికి కిలోనర వెండితోని కిరీటాన్ని బహుకరించారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మకు కుటుంబ సభ్యులతో కలిసి విఠల్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ కోరికలు తీర్చే మహా మహిళా గల దేవత అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు తాండూరు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సుధాకర్, పాపయ్య, నర్సింలు నాగప్ప, మెకానిక్ సుధాకర్, క్యాషియర్ రాములు, అంజిలప్ప ఆలయ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జూలై 20:**

హవెలిఘనపూర్ మండలం లోని సర్దన గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం మహంకాళి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడు తూ మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజ లందరూ చల్లగా చూడాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో హవేలీ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్,గ్రామ అధ్యక్షులు కాపు కిషన్,నాయకులు సతీష్ రావు,రాజేశ్వరరావు,మేకల సాయిలు,రామచంద్ర రెడ్డి సాప సాయిలు,ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి శ్రీనివాస్ వడ్ల విఠల్ ప్రసాద్,రాములు, సిద్ధిరాములు,సత్యనారాయ ణ తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్క గణపతి దేవాలయంలో ఆడి వైభవంగా కృత్తికోత్సవ పూజ





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆడి కృత్తికోత్సవ పూజలు నిర్వహించడం జరిగింది దేవాలయ లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవాసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిరికి విశేషంగా తొలుత గణపతి పూజ సుబ్రహ్మణ్య పాశుపత పూజ సంకల్పం విభూదితో అభిషేకం పంచామృతలతో అభిషేకం విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది అనంతరం సుబ్రమణ్య స్వామి మూల మంత్ర హెూమం నిర్వహించుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ శివం దువ్వేది ఆనంద్ కుమార్ త్రిపాఠి రోహిత్ ఉపాధ్యాయ మనోజ్ త్రిపాఠి హరికృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ భక్తులందరికీ మహా ఆశీర్వచనం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ నాగమణి శ్యాంసుందర్ వెంకట సాయి తేజ గంటా శ్రీనివాసరావు పద్మ తదితరులు పాల్గొని అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.

# తాండూర్ డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని ఆగస్టు 4న ఎస్పీ కార్యాలయం ముట్టడి



**- జయప్రదం చేయాలని సిఐటియు దళిత ప్రజా సంఘాల పిలుపు**

**తాండూరు జూలై 20 :**

తాండూర్ డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని ఆగస్టు 4న ఎస్పీ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని సిఐటియు దళిత ప్రజా సంఘాల పిలుపునిచ్చాయి. తాం డూరు మండలం చేనిగేష్ పూర్ గ్రామంలో ఎరుకల కులానికి చెందిన మహిళలను మానసికంగా వేధింపులకు గురి చేసిన శారద బస్వరాజ్ కుటుంబం పై కులం పేరుతో దూషించి దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ బుస చంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లాల లో ఎస్సీ ఎస్టీల కులం పేరుతో దూషించి దాడులు దౌర్జన్యాలు అవమానించడం జరుగుతున్న స్థానికంగా తాండూరు నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా కఠినంగా శిక్షించకుండా నిర్లక్ష్యం చేస్తున్న దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులతో కుమ్మక్కైన తాండూరు డిఎస్పి పై చర్య తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

తాండూరు మండలం చేనిగేష్ పూర్ గ్రామంలో ఎరుకల కుటుంబానికి చెందిన మహిళలను మానసికంగా వేధించిన శారద బస్వ రాజ్ వారి తండ్రి కిష్టప్ప లక్ష్మి ట్రాక్టర్ పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న వారిని దౌర్జన్యంగా గ్రామంలో రోడ్డు పైన రమేష్ గౌడ్ ఇంటి దగ్గర అడ్డుకొని ఎరుకల మహిళలను వేధింపులకు గురిచేసి నానా బూతులు తిడుతూ కులం పేరుతో దూషించి బహిరంగంగా అవమానించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన రమేష్ గౌడ్ నరేందర్ గౌడ్ నాని గౌడ్ నరేష్ గౌడ్ పవన్ గౌడ్ అందరు కలిసి ముక్కుమ్మడిగా ఎస్టీ ఎరుకల కుటుంబానికి చెందిన మహిళలు లక్ష్మి, శారద బస్వారాజును చేనిగేష్ పూర్ గ్రామంలో రోడ్డు పైన అడ్డుకొని మహిళలపైన వారి కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేసి బహిరంగంగా అవమానించి కులం పేరుతో దూషించిన దాడి చేసిన వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన వారిని అరెస్టు చేయకుండా దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులతో కుమ్మక్కైన తాండూరు డిఎస్పి పై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల మహిళల పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఎరుకల కుటుంబం పై దాడి చేసిన నిందితులని వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆగస్టు 4న ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఏ ఒక్కరిని కూడ ఇంత వరకు అరెస్టు చేయకుండా అగ్రకుల పెత్తందారులకు వత్తసు పలుకుతున్న తాండూరు డిఎస్పి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు తెలంగాణ రాష్ట్ర డీజీపీకి పిర్యాదు చేస్తాము అని హెచ్చరించారు. దళిత ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కే చంద్రయ్య ,ఎమ్మార్పీఎస్ తాండూరు పట్టణ అధికార ప్రతినిధి నరేష్ కెవిపిఎస్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండకల్ గ్రామంలో బోనాల జాతరలో పాల్గొన్న భీమ్ భరత్



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ళ నియోజక వర్గంలోని శంకర్‌పల్లీ మండలం కొండకల్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతర పండుగలో పోచమ్మ తల్లి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో సంతోషంగాఉండాలని కోరుకున్నారు.గ్రామ వాసులు పోచమ్మ ఆలయం వద్ద బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొండకల్ గ్రామ వాసులు గ్రామ పెద్దలు డప్పు చప్పుళ్ళతో, పోతురాజుల ఆటలతో ,వివిధ రకాల విన్యాసాలతో భీమ్ భరత్ కు స్వాగతం పలికారు

అనంతరం పోతురాజులతో, గ్రామస్థులతో కలిసి డప్పు చప్పుళ్లకు చిందులేసిన భీమ్ భరత్ .ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ఆయా గ్రామ పెద్దలు కాశి నాథ్



గౌడ్ , శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , వెంకట్ రాజు , సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి , గ్రామ పెద్దలు , యువకులు , ప్రజలు ,భారీ సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు , పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి



**పంటలు వేసిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి.**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఏఐకెఎఫ్ రాష్ట్ర బృందం**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైతుల ప్రస్తుత తక్షణ అవసరాలైన సరిపడా యూరియా, పంట రుణాలు రెండు లక్షల రుణమాఫీని భేశరత్తుగా అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి మెమోరాండం ఇచ్చినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈ మేరకు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ సహయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏఐఏ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి లా ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ప్రస్తుత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గత సంవత్సరం కంటే 40 శాతం తక్కువ పంటలు వేసిన అందుకు తగిన విధంగా సరైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించి పంట రుణాలు ఎరువులు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతుల పంటలకు సరిపడా యూరియా దొరకక రోజంతా లైన్ లో నిలబడి అష్ట కష్టాలు పడితే ఒకటి రెండు బస్తాలకు మించి ఇవ్వడం లేదని మరోవైపు రైతుల్లో కన్ఫ్యూజన్ నింపే విధంగా సరిపడా ఉందని ఒకవైపు ప్రత్యామ్నాయంగా వెతకాలని మరోవైపు డీలర్లే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఇంకోవైపు పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో కాలం వెళ్ళబుచుతూ రైతుల యూరియా కొరతను మాత్రం తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షతను మాని రాష్ట్ర కోట కనుగుణంగా యూరియాను పంపించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రైతుల సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, దీంతోపాటు పంటల పెట్టుబడి కోసం పంట రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు కుంటి సాకులతో అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎస్ఎల్బీసీ ఆదేశాలు స్పష్టంగా ఉన్న అమలు చేయడం లేదని ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారాలు ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా తక్షణమే పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పంట రుణం మాఫీ బేసరత్తుగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పోతుగంటి కాశి వస్సుల కిరణ్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం. రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద విడుదలైన నిధులను ఆదివారం చోడవరం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా 13 మందికి అందజేశారు. చోడవరం నియోజకవర్గ పరిధిలో సుమారు 13 మందికి సి.ఎం. సహాయ నిధి నుంచి రూ.9,53,869 లు. చెక్కులను ఎమ్మెల్యే రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావికమతం మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ గంగాధర్, పుల్లేటి శంకర్ పాల్గొన్నారు.

# ఎదురుగట్ల గ్రామంలో ఆషాడమాసం వనభోజనాలు

**ఎదురుగట్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు కోడం శ్రీనివాస్**



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల శ్రీ రాజ రాజేశ్వర పద్మ శాలి సంఘము ఆధ్వర్యంలో 30 కుటుంబాలు సుమారు 200 మంది ప్రజలు పాల్గొన్నారు మహిళలు పోచమ్మ కు మొక్కలు తీర్చి ఘనంగా బోనాలు తీసి వనభోజనాలు చేశారు గ్రామ దేవతలు ఎల్లప్పుడూ ప్రజలను చల్లగా చూడలిని ఏ కీడు సోకాద్దని ప్రజలు చల్లగా ఉండాలి అని పద్మశాలి అధ్యక్షులు కోడం శ్రీనివాస్ తెలిపారు ఇచ్చట కోడం కనుకయ్య అంజయ్య బత్తుల రాజు రమేష్ కార్తీక్ పద్మశాలి కుటుంబం సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంచనగిరిలో రేణుక ఎల్లమ్మ మైసమ్మ బోనాల పండుగలో బోనం ఎత్తిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం దేవదాయ శాఖ మంత్రి కోండ సురేఖ మాజి శాసన మండలి సభ్యులు కోండ మురళిధర్ రావు ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నా వంచనగిరి కోట గండి మైసమ్మ. రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల బోనాల కార్యక్రమం లో పాల్గొన్న 23వ డివిజన్ మాజి కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ.

# మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిక పండ్ల నరహరిని

**సన్మానించిన వరంగల్ బిజెపి నాయకులు**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి నేడు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నివాసానికి వచ్చిన సందర్భంగా వారిని కలిసి శాలువా కప్పి సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వీరితో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తదిత బిజెపి నాయకులు పాల్గొన్నారు.

